ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 08.06.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయి. వివిధ దేశాల అధినేతలు ఈ కార్యక్రమానికి హాజరవనున్నారు.

2.  కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీని లోక్ సభ లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నుకుంటూ విస్తృత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

3.  2024 నీట్ పరీక్షలో మొత్తం ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని , దేశవ్యాప్తంగా పరీక్ష నిర్వహణలో ఎటువంటి లోపాలు జరుగలేదని ఎన్టిఏ స్పష్టం చేసింది

4.  నైరుతి రుతుపవనాలు తెలంగాణలో మరిన్ని ప్రాంతాలకు ఈరోజు విస్తరించాయి. రానున్న రెండు మూడు రోజుల్లో ఇతర ప్రాంతాలకూ రుతు పవనాలు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలియచేసింది.

**PM- SWEARING-IN:**

కేంద్రంలో  కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా ఆహ్వానించారు. రేపు సాయంత్రం  7  గంటల  15  నిమిషాలకు రాష్ట్రపతి భవన్ లో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుంది. ప్రధానమంత్రి ,  మంత్రి మండలి  సభ్యుల చేత రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. నరేంద్రమోదీ నిన్న రాష్ట్రపతి  ద్రౌపది ముర్మును కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించారు. అంతకు ముందు  బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా నేతృత్వంలో ఎన్డీఏ బృందం రాష్ట్రపతిని కలిసి  నరేంద్రమోదీ పేరును ప్రధానమంత్రిగా ప్రతిపాదిస్తు లేఖను

అందజేశారు. ఎన్డీఏ లోని వివిధ పార్టీలు తమ తమ మద్దతు లేఖలను కూడా రాష్ట్రపతికి అందజేశాయి. దేశం నలుమూలల నుంచి నాయకులు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యేందుకు న్యూఢిల్లీకి చేరుకుంటున్నారు. శ్రీలంక అధ్యక్షుడు రణీల్ విక్రమ్ సింఘే , మాల్దీవ్స్ అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ ముయిజు , సెషల్స్ ఉపాధ్యక్షులు అహ్మద్ అఫీఫ్ , బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా , మారిషస్ ప్రధానమంత్రి ప్రవింద్ కుమార్ జగన్నాధ్ , నేపాల్ ప్రధానమంత్రి పుష్పకమల్ దహల్ ప్రచండ, భూటాన్ ప్రధానమంత్రి షేరింగ్ తోబ్గే ప్రమాణస్వీకారానికి హజరవుతారని విదేశీ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**CWC-MEET:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీని లోక్ సభ లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నుకుంటూ విస్తృత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కమిటి సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... సీనియర్ నాయకుడు కెసి వేణుగోపాల్ రాహుల్ గాంధి నాయకత్వంలో ఒక ధృడమైన , అప్రమత్తమైన ప్రతపక్షాన్ని నిర్మిస్తామని అన్నారు. అంతకుముందు CWC సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే... నూతన పార్లమెంట్ సభ్యులు అందరిని అభినందించారు. విపత్కర పరిస్థితుల మధ్య కాంగ్రెస్ అభ్యర్థులు పోరాడి విజయం సాధించారని కొనియాడారు. న్యాయ్ యాత్ర మొదలైన మణిపూర్ లో ఉన్న రెండు సీట్లనూ కాంగ్రెస్ గెలుచుకుందని, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్ లో కూడా గెలుపు సాధించిందని ఖర్గే అన్నారు. దేశ వ్యాప్తంగా రాజ్యాంగాన్ని , ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు లభించిదని ఆయన అన్నారు. కూటమిలో ఇతర పార్టీలతో పార్లమెంట్ లోను , బయట కూడా కలిసి పనిచేస్తామని ఖర్గే అన్నారు. పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధి , రాహుల్ గాంధి, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధి వాద్రా , తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

**NTA- NEET :** 2024 నీట్ పరీక్షలో మొత్తం ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని దేశవ్యాప్తంగా పరీక్ష నిర్వహణలో ఎటువంటి లోపాలు లేవని జాతీయ పరీక్ష సంస్థ ఎన్టిఏ స్పష్టం చేసింది మే 5వ తేదీన ఈ పరీక్ష నిర్వహించగా ఈనెల 4వ తేదీన ఫలితాలు ప్రకటించారు. అభ్యర్థులు ఇందుకు సంబంధించి వ్యక్తం చేసిన సందేహాలు , అభ్యంతరాలపై న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో స్పందిస్తూ ఎన్ టి ఏ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ సింగ్ పేపర్ లీక్ అనేది ఎక్కడా జరగలేదని తేల్చి చెప్పారు నీట్ పరీక్షకి సంబంధించిన సమస్య కేవలం 6 కేంద్రాలకు పరిమితమైందని 1600 మంది అభ్యర్థులు మాత్రం తప్పుడు ప్రశ్నాపత్రం పంపిణీ కారణంగా కొంత సమయం కోల్పోయారని ఆయన చెప్పారు ఆ 1600 మంది అభ్యర్థుల సమస్యను పరిశీలించి వారి ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఎన్ టి ఏ ఒక ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తుందని ఆయన తెలియజేశారు.

**NSD**

**MLC:** నల్గొండ-ఖమ్మం- వరంగల్ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. మూడ్రోజుల పాటు ఉతంఠగా జరిగిన ఓట్ల లెకింపులో ద్వితీయ ప్రాధాన్యత ఓట్లలో రెండో స్థానంలో ఉన్న బిఆర్ఎస్ అబ్యర్థి రాకేశ్‌రెడ్డి ఎలిమినేషన్‌తో మల్లన్న విజయం సాధించారు. తొలి ప్రాధాన్యత ఓటులో ఎవరు గెలుపుకోటా సాధించక పోవడంతో 6వతేది సాయంత్రం నుంచి ఎలిమినేషన్ పద్దతిలో ద్వితీయ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొత్తం 52మందిలో 51మంది అభ్యర్థులను ఎలిమినేట్ చేయడంతో కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న ఎన్నికైనట్లుగా అధికారులు ప్రకటించారు. ఈ స్థానంలో ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి జనగాం ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడంతో ఉపఎన్నిక జరిగింది. ఎమ్మెల్సీ గా ఎన్నికైన మల్లన్నకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

PTC, WGL

**BREAK**

**<u>FISH PRASADAM:</u>** బత్తిని కుటుంబం ఏటేటా ఇచ్చే చేప ప్రసాదం కార్యక్రమం వార్షిక పంపిణీ ఈ ఉదయం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ప్రారంభమైంది. 24 గంటల పాటు జరిగే ఈ చేప మందు పంపిణీ కార్యక్రమం రేపు ఉదయం 10 గంటల వరకు కొనసాగుతుంది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉబ్బసంతో బాధపడే రోగులకు ఈ ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. 2023లో దాదాపు రెండు లక్షల మంది చేప ప్రసాదం స్వీకరించగా , ఈ సంఖ్య మరింతగా పెరుగుతుందని నిర్వాహకులు అంటున్నారు . మంత్రి పొన్నం ప్రభాకర్ , హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి , పార్లమెంట్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇదిలా ఉండగా, చేప ప్రసాదం పంపిణీలో విషాద సంఘటన చోటు చేసుకుంది. క్యూలో వేచియున్న ఒక వ్యక్తి తోపులాటలో హటాత్తుగా కుప్పకూలడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆయన మరణించారు. మృతుడిని నిజామాబాద్ జిల్లా వాసిగా గుర్తించినట్లు పోలీసులు చెప్పారు.

MIDDAY

**RAMOJI RAO:** మీడియా దిగ్గజం రామోజీ రావు అంత్యక్రియలు రేపు రంగారెడ్డి జిల్లా , అబ్దుల్లాపూర్ మెట్ లోని రామోజీ ఫిల్మ్ సిటిలో ప్రభుత్వ లాంఛనాలతో జరుగుతాయి. రామోజీ ఫిల్మ్ సిటి రూపకర్త, ఈటివి నెట్ వర్క్ అధినేత 87 ఏళ్ల రామోజీ రావు అనారోగ్యంతో ఒక ప్రైవేట్ హస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు మరణించారు. ఈనాడు గ్రూప్ ఛైర్మన్ అయిన రామోజీ రావు పార్థివ దేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఫిల్మ్ సిటిలో రామోజీరావు పార్థివ దేహానికి నివాళులర్పించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా శ్రద్ధాంజలి ఘటించారు. తెలుగు ఫిల్మ్ చాంబర్ రామోజీ రావు మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ , ఆయన గౌరవార్థం రేపు అన్ని సినిమా షూటింగ్ లు రద్దు చేసింది.

PTC, RR

**SOUTHWEST:** నైరుతి రుతుపవనాలు తెలంగాణలో మరిన్ని ప్రాంతాలకు ఈరోజు విస్తరించాయి. రానున్న రెండు మూడు రోజుల్లో ఇతర ప్రాంతాలకు కూడా నైరుతి రుతుపవనాలు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తన రోజువారి నివేదికలో తెలియచేసింది. రుతుపవనాల ప్రభావంతో రానున్న 24 గంటల్లో వికారాబాద్, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయి. రానున్న 48 గంటల్లో రాష్ట్రంలో అనేక చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు, ఈదురుగాలలో నెలకొంటాయని కూడా వాతావరణ హెచ్చరించింది . గత 24 గంటల్లో వనపర్తి జిల్లాలో కొన్ని చోట్ల భారీ వర్షం కురిసింది.

PN

**SINGUR:** సంగారెడ్డి జిల్లాలో సింగూరు కాలువల్లో సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ మరమ్మత్తులు చేపట్టేందుకు సేద్యపు నీటి శాఖ 168 కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరు చేసింది . ఈ బహుళార్ధ ప్రాజెక్ట్ కింద .... నాల్గపై వేల ఎకరాల ఆయకట్టు ఉంది . ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో సేద్యపునీటి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ ఈ నిధులను విడుదల చేశారు. కాంక్రీట్ లైనింగ్ పనుల ద్వారా నీరు నిరాటంకంగా ప్రవహించడంతో నీతి వృధా తగ్గించగలుగుతామని అధికారులు చెప్పారు.

PTC, SNGR

NALGONDA: బౌద్ధ టూరిజం సర్క్యూట్ లో తెలంగాణలోని బుద్ధవనంను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని పర్యాటక శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. టూరిజం ప్రమోషన్ లో భాగంగా నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ లో ఉన్న బుద్దవనం ప్రాజెక్టు ను స్థానిక ఎమ్మెల్యే జయవీర్ రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. అంతర్జాతీయ పర్యాటకులు విశేషంగా వచ్చే బుద్ధవనంలో దేశీయ , అంతర్జాతీయ పర్యాటకులకు కల్పిస్తున్న వసతులపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం విజయ్

విహార్ లో బుద్ధవనం అభివృద్ధి పనుల పురోగతి , మెరుగైన వసతుల కల్పనపై బుద్ధవనం , పర్యాటక శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

PTC, NLG

MAHBUBABAD: రైతులకు విత్తనాలు ఎరువుల కొరత లేకుండా చూడాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వ్యవసాయ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఐడిఓసి లో వ్యవసాయశాఖ అధికారులతో విత్తనాలు మరియు ఎరువులపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ విత్తన దుకాణాలను క్షుణంగా తనిఖీలు నిర్వహించాలని , వానకాలానికి సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని , జిల్లాలో ఉన్న డీలర్లు వారి నియమ నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ,ఎరువులను విక్రయించాలని , నిబంధనలు పాటించని విత్తన డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

PTC, MHBBD

LOK ADALAT: కక్షిదారులకు సత్వర న్యాయం అందించడానికి లోక్ అదాలత్ సరైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా జడ్జి ప్రారంభించి పలు కేసులను కక్షిదారుల సమక్షంలో అప్పటికప్పుడే రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. నాగర్ కర్నూలు జిల్లా కోర్టుతోపాటు కల్వకుర్తి , కొల్లాపూర్, అచ్చంపేట పట్టణాల్లోని కోర్టుల్లో నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా 17,387 కేసులు, వివిధ బ్యాంకు కేసుల్లో రాజీ కుదరగా , దాదాపు 35 లక్షల 3,183 రూపాయల సెటిల్‌మెంట్ అయినట్లు జడ్జి తెలిపారు.

PTC, NKRNL